APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు 2లో



శక్తికాంత దాస్‌కు ప్రమోషన్ 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 23-02-2025 | సంపుటి : 15 | సంచిక : 215 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## సీఎం రేవంత్ కుర్చీ లాగేస్తున్న ఏపీ బీజేపీ

- ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- కృష్ణా జలాలు దోపిడీ చేస్తున్నట్లు రేవంత్ చెప్పడం దారుణం
- ప్రజలను మోసం చేసి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడు
- కేంద్రంతో సఖ్యతతో ఏపీ నిధులు తెచ్చుకుంటోంది

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** ఏపీ కృష్ణా జలాల్ని దోపిడీ చేస్తున్నట్లు తెలంగాణ సీఎంరేవంత్ రెడ్డిచెప్పడం దారుణం సీఎం రేవంత్ రెడ్డిని దింపబోతున్నారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ఏపీ బీజేపీపార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి. తాజాగా కర్నూలు లో మీడియాతో మాట్లాడారు. ఏపీ బీజేపీ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి. ఏపీ కృష్ణ జలాలను దోపిడీ చేస్తున్నారని టీ సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం దారుణం అంటూ ఆగ్రహించారు. ఏపీ ప్రజలను, రైతులను దోపిడీ దొంగలుగా చెప్పడం దారుణమన్నారు. ఒక సీఎంమాట్లాడడం సహేతుకమైందా? అంటూ నిలదీశారు. శ్రీశైలం డ్యామ్ నిర్మాణం

మిగతా 2వ పేజీలో...

# కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం



- నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది
- కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి
- కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ



**హైదరాబాద్- నీలగిరివార్త :** బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెల్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా

మిగతా 2వ పేజీలో...



# ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

- సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పైకప్పు
- ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి తరలించి చికిత్స
- సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి
- హుటాహుటిన చేరుకున్న ఉత్తమ్

**నాగర్‌కర్నూలు- నీలగిరివార్త :** ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీ టర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం

మిగతా 2వ పేజీలో...

### సీఎం రేవంత్‌కు ప్రధాని ఫోన్

- దోమలపెంట ఎస్‌ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై ఆరా
- పూర్తి స్థాయి సహకారం అందిస్తామని పీఎం వెల్లడి

2లో

# నాడు కేసీఆర్ చేసిన అవమానాలు అనేకం



- అర్ధరాత్రి బట్టలు మార్చుకునే టైమివ్వకుండా అరెస్ట్ చేసి వేధించారు
- అయినా బెదరకుండా పోరాడి కేసీఆర్ మెడలు వంచిన
- 6 గ్యారంటీలతో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్‌తో ప్రజలకు ఒరిగిందేమిటి?
- కాంగ్రెస్ మోసాలపైనా యుద్ధం ప్రకటించినం
- నమ్మకద్రోహి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పే టైమొచ్చింది
- బీజేపీ అభ్యర్థులు గెలిచిన వెంటనే కాంగ్రెస్‌పై యుద్ధభేరీ మోగిస్తాం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు బీజేపీదేనని సర్వే సంస్థలన్నీ తేల్చేశాయి
- కాంగ్రెస్‌లో పోటీచేసే వాళ్లే లేక బయటి వ్యక్తిని బరిలో నిలబెట్టారు
- టీఆర్‌ఎస్‌కు పోటీ చేసే ముఖం లేక బరి నుండి తప్పుకుంది
- బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించి పోరాడే కార్యకర్తల్లో మనోధైర్యం నింపండి
- గ్రాడ్యుయేట్లు, టీచర్లకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విజప్తి
- కామారెడ్డిలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌పై ధ్వజం

**కామారెడ్డి- నీలగిరివార్త :** ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న తనను అవమానకరంగా అరెస్ట్ చేయించి ఇబ్బంది పెడితే ఇతరులెవరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయరనే ఉద్దేశంతో నాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనను అనేక రకాలుగా అవమానించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. "ఆనాడు మా అత్తమ్మ చనిపోతే పక్షి ముట్టే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఇంటికి వస్తే.... కేసీఆర్ ఆదేశాల మేరకు అర్ధరాత్రి నా ఇంటిపై పోలీసులు దాడి చేసి బట్టలు మార్చుకునే టైం కూడా ఇవ్వకుండా జీపులో ఎక్కించుకుని పోయి రాత్రంతా అనేక పోలీస్ స్టేషన్లు తిప్పి వేధించారు. అయినా భయపడలే. కేసీఆర్ పై పోరాటాన్ని కొనసాగించిన. ఫాంహౌజ్ కే పరిమితమైన కేసీఆర్ ను ధర్నా చౌక్ కు గుంజుకొచ్చిన. కేసీఆర్ ను గద్దె దించిన.'"అని చెప్పారు. బీఆర్ఎస్ ను గద్దె దించి కాంగ్రెస్ కు ఓటేస్తే ఏ మార్పు లేదని అన్నారు. 6 గ్యారంటీల పేరుతో మోస పూరిత హామీలిచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయకుండా ప్రజలను దారుణంగా మోసం చేయడంతోపాటు అవినీతి, అక్రమాలతో వేల కోట్లు దోచుకుంటోందని మండిపడ్డారు. పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు అన్ని వర్గాల పక్షాన అలుపెరగని పోరాటాలు చేస్తున్న బీజేపీకి అండగా

మిగతా 2వ పేజీలో...

# తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి



- యాక్సిడెంటల్ సిఎం అంటూ విమర్శలు
- దమ్ముంటే ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చ చేద్దాం
- బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సవాల్

**హైదరాబాద్- నీలగిరివార్త :** కాంగ్రెస్ ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం

మిగతా 2వ పేజీలో...



## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

**నిజామాబాద్ - నీలగిరివార్త :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు

మిగతా 2వ పేజీలో...

# నేటి గ్రూప్-2 పరీక్షలు యధాతథం

**పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్పష్టీకరణ**

**అమరావతి- నీలగిరివార్త :** ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 పరీక్షలు ఆదివారం 23వ తేదీ యథాతథంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇటీవల ఈ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వచ్చిన వార్తలపై ఏపీపీఎస్సీ క్లారిటీ ఇచ్చింది. కమిషన్ తెలిపిన ప్రకారం, ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలను తీసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కమిషన్ సూచించింది. గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాలు, సమయాలు, ఇతర వివరాలను అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో చూసుకోవాలని కమిషన్ తెలిపింది. ఏపీపీఎస్సీ తెలిపిన ప్రకారం ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున, ఈ సమయంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కమిషన్ పేర్కొంది. ఈ కోడ్ ప్రకారం ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పరీక్షలు వాయిదా వేయడం

మిగతా 2వ పేజీలో...



# వచ్చేనెలలో కొత్త రేషన్‌కార్డులు

- ఆధునిక టెక్నాలజీతో క్యూ ఆర్ కోడ్ కార్డులు అందిస్తాం
- మహిళలందరూ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి
- జిల్లాలో 4లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు
- మే నెల నుంచి మధ్యాహ్న భోజనానికి, సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం
- ఏపీ పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- సంగంలో రైసుమిల్లు, జెండాదిబ్బలో స్టాక్‌పాయింట్ తనిఖీ చేసిన మంత్రి

**నెల్లూరు- నీలగిరివార్త :** రాష్ట్రవ్యాప్తంగా వచ్చేనెల నుంచి కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం సమీపంలోని రైసుమిల్లును, జెండాదిబ్బ వద్దనున్న బహుళ ప్రయోజన సౌకర్య

మిగతా 2వ పేజీలో...



# మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు

## మొత్తం 14,236 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం

**హైదరాబాద్- నీలగిరివార్త :**




రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

# శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

## ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా నియామకం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు జీఎస్టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారం భమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు.

# నేటి గ్రూప్-2 పరీక్షలు యధాతథం

మొదటిపేజీ తరువాయి..

వంటి చర్యలు తీసుకోవడం నిషిద్ధం. అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయడం సాధ్యం కాదని కమిషన్ స్పష్టం చేసింది. ఈ ప్రకటనపై గ్రూప్ 2 అభ్యర్థులు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. ఈ ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అయిన అభ్యర్థులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తుండగా, సరిగా ప్రిపేర్ కానీ వారు మాత్రం నిరాశపడుతున్నారు. గ్రూప్ 2 పరీక్షలు ఏపీ వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో నిర్వహించబడనున్నాయి. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో ఉన్న సమాచారం ఆధారంగా తమ పరీక్షా కేంద్రాలను చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి చేరుకోవాలని, అవసరమైన పత్రాలను కూడా తీసుకురావాలని కమిషన్ ఈ సందర్భంగా సూచించింది. ఏపీపీఎస్సీ అభ్యర్థుల పరీక్షకు సంబంధించిన సమాచారాన్ని తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులకు ఎలాంటి సందేహాలైనా ఉంటే, వారు కమిషన్ అధికారిక నంబర్ లేదా ఇమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో రేపు జరిగే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షల కోసం అభ్యర్థులు తమ సన్నాహాలను పూర్తి చేసుకోవాలని కమిషన్ సూచనలు జారీ చేసింది. పరీక్షకు హాజరయ్యే సమయంలో నిబంధనలను పాటించాలని సూచించింది.

# సీఎం రేవంత్‌కు ప్రధాని ఫోన్

- దోమలపెంట ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై ఆరా
- పూర్తి స్థాయి సహకారం అందిస్తామని పీఎం వెల్లడి
- ఈ రాత్రికే భారత సైన్యం రాబోతోందని మంత్రి ఉత్తమ్ ప్రకటన.

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**





సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేసారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ లో జరిగిన ప్రమాదంపై ఆరా తీశారు ప్రధాని. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను ప్రధాని మోదీకి వివరించారు సీఎం రేవంత్ రెడ్డి. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధానికి తెలిపారు సీఎం. ఈ సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్? రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారని ప్రధానికి వివరించారు సీఎం రేవంత్. అయితే సహాయక చర్యల కోసం వెంటనే ఎన్డీఆరెఫ్ టీం ను పంపిస్తామని సీఎంకు చెప్పారు ప్రధాని మోదీ. అలాగే ఇందుకోసం పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు ప్రధాని మోదీ. అయితే కాసేపట్లో ఎస్ఎల్ బీసీ టన్నెల్ దుర్ఘటన వద్దకు చేరుకోనున్నాయి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు. విజయవాడ నుండి 2, హైదరాబాద్ నుండి మరో టీంతో కలిసి ప్రమాద ఘటనా స్థలికి చేరుకోనున్నాయి ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ బృందాలు. ఇదిలా ఉండగా, శ్రీశైలం ఎస్ఎల్‌బీసీలో జరిగిన ప్రమాదం కారణంగా టన్నెల్ లో చిక్కుకుపోయిన 8 మందిని కాపాడేందుకు భారత సైన్యం,ప్రకృతి వైపరీత్యాల కారణంగా తలెత్తే ప్రమాదాలను కాపాడే బృందం శనివారం రాత్రి వరకు ప్రమాదస్థలికి చేరుకుంటారని రాష్ట్రమంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

# కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

మొదటిపేజీ తరువాయి..

చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాథ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, విహెచ్, మంత్రులు భట్టి, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

# నాడు కేసీఆర్ చేసిన అవమానాలు అనేకం

మొదటిపేజీ తరువాయి..

నిలిచేందుకు మళ్లీ సమయం వచ్చిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించి కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని కోరారు. తద్వారా పోరాడే కార్యకర్తలకు బలం చేకూర్చాలని విజప్తి చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి పట్టణానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్, స్థానిక బీజేపీ నేతలతో కలిసి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగం పాఠం వివరాలిలా ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు బీజేపీ బలపర్చిన అభ్యర్థులదేనని సర్వే సంస్థలన్నీ తేల్చేశాయి. ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ పార్టీ ఓటుకు 7 నుండి 10 వేల రూపాయలిస్తోంది. బీఆర్ఎస్ కు అభ్యర్థులే కరువై పోటీ నుండే తప్పుకుంది. కాంగ్రెస్ నుండి పోటీ చేసే వాళ్లు లేకపోవడంతో బయట నుండి వచ్చిన వ్యక్తులను తీసుకొచ్చి బరిలో నిలబెట్టారు. కాంగ్రెస్ లో పోటీ చేసే వాళ్లే లేక బయట నుండి వ్యక్తిని తెచ్చి బరిలో నిలబెట్టారు. టీఆర్ఎస్ కు పోటీ చేసే ముఖం లేక బరి నుండి తప్పుకుంది. 6 గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పుందుకు మేధావులు సిద్ధమయ్యారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఎవరు గెలిచినా మళ్లీ అధికార పార్టీలోనే కలుస్తారు. కానీ పట్టభద్రులు, ఉద్యోగుల కోసం తెగించి కొట్లాడి అండగా నిలిచే పార్టీ బీజేపీ మాత్రమే. ప్రపంచంలోనే బీజేపీ నెంబర్ వన్. సభ్యత్వంలో బీజేపీ నెంబర్ వన్. విజయంలోనూ నెంబర్ వన్. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు కూడా నెంబర్ వన్. నెంబర్ 1 కు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించండి. మోసాలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ను మించిపోయింది. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసామని మాట తప్పింది. నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేసింది. టీచర్లకు డీఏల్లేవు. జీపీఎఫ్ లో దాచుకున్న పైసలు కూడా ఇయ్యడం లేదు. పీఆర్సీ లేదు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించిన వెంకటరమణారెడ్డి నిజంగా జెయింట్ కిల్లర్. ఆయనో ఫైర్ బ్రాండ్. మంచి ఇమేజ్ వచ్చింది. కామారెడ్డి ప్రజలు గ్రేట్. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలకు గుణపాఠం చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి బుద్ధి చెబుతారనే నమ్మకం ఉంది. ప్రజల పక్షాన కొట్లాడింది బీజేపీ మాత్రమే. వడ్ల కొనుగోలు కోసం నల్లగొండ జిల్లాకు వెళితే బీఆర్ఎస్ నేతలు రాళ్లదాడి చేసి భయపెట్టాలని చూశారు. అయినా బెదరకుండా ఉద్యమించి రైతుల పక్షాన నిలిచిన పార్టీ బీజేపీ మాత్రమే. ఉద్యోగుల పక్షాన దెబ్బలు తిన్నది, 317 జీవోకు వ్యతిరేకంగా లాఠీదెబ్బలు తిని జైలు పాలైంది బీజేపీ. టీచర్లకు నెలనెలా జీతాలొచ్చేలా కొట్లాడి సాధించింది బీజేపీ మాత్రమే. పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన మేం పోరాడుతుంటే... తపస్ మినహా ఏ ఒక్క ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ముందుకు రాలేదు. సంఘీభావం తెలపలేదు. ఉద్యోగులను పట్టించుకోలేదు. అట్లాంటి సంఘాలు మీ ముందుకొస్తే ఓటేస్తారా? నేను ప్రజల పక్షాన ఉద్యమిస్తుంటే ఓర్వలేక ఆనాడు అర్ధరాత్రి నా ఇంటిపై పోలీసులు దాడి చేసి బట్టలు వేసుకునే టైం కూడా ఇవ్వకుండా జీపులో ఎక్కించుకుని పోయి రాత్రంతా అనేక పోలీస్ స్టేషన్లు తిప్పి వేధించారు. అయినా భయపడలే. కేసీఆర్ మెడలు వంచిన. ఫాంహౌజ్ కే పరిమితమైన కేసీఆర్ ను ధర్నా చౌక్ కు గుంజుకొచ్చిన. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోంది. అధికారంలోకి వస్తే ఉచితంగా లే అవుట్ క్రమబద్దీకరణ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్లు దండుకునేందుకు సిద్ధమైంది. ఇచ్చిన హామీలేవీ అమలు చేయడం లేదు. అడుగడుగునా మోసం చేస్తోంది. తెలంగాణ సర్వనాశనమైతోంది. మీకోసం బీజేపీ కార్యకర్తలు తెగించి కొట్లాడారు. కుటుంబాలకు దూరమై మీ కోసం పోరాడుతున్నారు. 24 గంటలపాటు మీకోసమే పనిచేశారు. పోలీసులు లాఠీఛార్జ్ చేసినా, జైలుకు పంపినా భయపడటం లేదు. అలాంటి కార్యకర్తలు మమ్మల్ని అడుగుతున్నారు. మీ కోసం పోరాడినందుకు ఒక్కో కార్యకర్తపై 30 నుండి 40 కేసులున్నయ్. ఇన్ని పోరాటాలు చేసినందుకైనా బీజేపీకి ఓటేస్తారా? లేదా? అని అడుగుతున్నరు. బీజేపీకి ఓటేయకపోతే పోరాటాలు ఎందుకు చేయాలని అడిగితే మేం ఏం సమాధానం చెప్పాలే. ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో ఇప్పుడు పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు తగిన తీర్పు ఇచ్చే అవకాశం వచ్చింది.

దయచేసి బీజేపీకి ఓటేసి పోరాటాలకు మద్దతివ్వాలని కోరుతున్నా. అన్నారు.

# తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ.. రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలి పారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేదకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే.. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయ కుండా.. అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రాతో రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌కు వెన్నుపోటు పొడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై కూడా కేటీఆర్ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలబడుతున్నారన్నారు. రేవంత్, సంజయ్‌లు.. ఆర్ఎస్ బ్రదర్స్ అని మార్కెట్‌లో చెప్పుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బిల్డర్స్ దగ్గర స్క్వేర్ ఫీట్‌కు రేవంత్ రెడ్డి.. 150 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాహుల్, మోదీ కులంతో ప్రజలకు ఏంటి లాభం అని ప్రశ్నించారు.

# వచ్చేనెలలో కొత్త రేషన్‌కార్డులు

మొదటిపేజీ తరువాయి..

గోదాము (స్టాక్ పాయింట్)ను మంత్రి తనిఖీ చేశారు. రైసుమిల్లును తనిఖీ చేసి ధాన్యం సేకరణకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెండాదిబ్బ వద్ద స్టాయిపాయింట్‌ను తనిఖీ చేసి స్టాకు వివరాలు, సరఫరా మొదల్కైన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మహిళలనుద్దేశించి మాట్లాడారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమన్నారు. మహిళలందరూ కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వచ్చేనెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక టెక్నాలజీతో క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రేషన్‌కార్డులను అందిస్తామని చెప్పారు. రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దీపం-2 పథకం హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చారని, ఇందులో భాగంగా ఈ జిల్లాలో 4లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 93.42లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, ఈ ఏడాది 1.50 కోట్లు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా వున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారం మహిళలందరూ తెలుసుకోవాలని, భాగస్వామ్యం కావాలని సూచించారు. మే నెల నుంచి అన్ని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని మంచి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని చెప్పారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారు అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ప్రజలందరూ కూడా మంచి పరిపాలన అందిస్తున్న ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ స్టాక్ పాయింట్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారని, ఇలాంటి చిత్తశుద్ధి గల మంత్రి సివిల్ సప్లయిస్ మంత్రిగా వుండడం మనందరి అదృష్టంగా ఎంపీ చెప్పారు. జిల్లాలోని స్టాక్ పాయింట్ల అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తమై ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రజలకు తుకాల్లో తేడాలు లేకుండా నాణ్యమైన వస్తువులను అందించాలని సూచించారు. అన్ని వస్తువులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు ఉండేలా చూసుకోవాలని సూచించారు.

# సీఎం రేవంత్ కుర్చీ లాగేస్తున్న ఏపీ బీజేపీ

మొదటిపేజీ తరువాయి..

ఎవరి త్యాగలతో నిర్మించారో?వారికి నీరు వినియోగించుకునే పరిస్థితుల్లో ఉన్నారా? రేవంత్ రెడ్డికి తెలియదా? అంటూ ప్రశ్నించారు. ప్రజలను మోసంచేసి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారన్నారు.ఏపీ తన కాళ్ళ మీద నిలబడుతుంది, కేంద్రంతో సఖ్యతతో నిధులు తెచ్చుకుంటున్న విషయాన్ని గుర్తుచేశారు.తెలంగాణలో ఒక్క స్కీం కూడా అమలు చేసే పరిస్థితి లేదని చురకలంటించారు అంటించారు విష్ణువర్ధన్ రెడ్డి. ఏపీ,తెలంగాణ మధ్య కావాలనే జలవివాదాలు సృష్టిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి కపటనాటకం ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి బేషరతుగా ఏపీప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు విష్ణువర్ధన్ రెడ్డి. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపుతారని పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. అందుకే రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడుతు న్నారా? అంటూ ఫైర్ అయ్యారు. దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. దేశంలో 22 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంటే కాంగ్రెస్ ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికారం కోల్పోతుందన్నారు. ఏపీలో జగన్ క్యాబినెట్ ఒక్క మంత్రి తప్ప అందరూ ఓడిపోయారని చురకలు అంటించారు. ఇపుడు వివిధ మంత్రిత్వ శాఖలను వైసీపీ నేతలు విమర్శిస్తున్నారని ఆగ్రహించారు. వైసీపీ హయాంలో ఆయా మంత్రులు ఆయా శాఖలను మంచిగా చేసి ఉంటే మంత్రులు ఎందుకు ఓడిపోయారని ఎద్దేవా చేశారు. మంత్రి సత్యకుమార్, నారా లోకేష్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.

# కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

మొదటిపేజీ తరువాయి..

వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం
23-2-2025




# సచివాలయంలో మిషన్ భగీరథ పై మంత్రి సీతక్క సమీక్ష...

హాజరైన మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్ రెడ్డి, ఇతర అధికారులు



కూకట్ పల్లి ఫిబ్రవరి 22 నీలగిరి వార్త

మిషన్ భగీరథ తాగునీటి సరఫరా పై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివరాలను మంత్రికి నివేదించిన అధికారులు
ఇప్పటి వరకు ఎక్కడా తాగునీటి సమస్య లేదని తెలిపిన అధికారులు
ఏదేని గ్రామంలో సమస్యల తలెత్తిన వెంటనే సమస్యను పరిష్కరిస్తున్నామన్న అధికారులు
ప్రతి రోజు ఉదయం 8 గంటలకు జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తున్నామని చెప్పిన అధికారులువేసవి లో ఎలాంటి తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు చెక్ చేయాలి అని సీతక్క అధికారులకు సూచించారు.విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.పంప్ హౌస్ మోటర్లలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలి.అని ఈఎన్సీ నుంచి గ్రామ స్థాయి వరకు మిషన్ భగీరథ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. ఆమె అన్నారు. ప్రతి రోజు తాగు నీటి సరఫరాపై జిల్లా అధికారులతో సమీక్ష చేపట్టి నివేదిక సమర్పించాలి. అన్నారు. ఎక్కడైన సాంకేతిక సమస్యలు తలెత్తినా తక్షణం పరిష్కరించాలి సమస్యలు తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి అని రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలున్నందున, ఈ వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి అని తాగునీటి అవసరాలు తీర్చేందుకు అవసరమైతే జిల్లా కలెక్టర్ల కు ప్రత్యేక ఫండ్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నాం అని మంత్రి సీతక్క ఉన్నారు.

# నుమాయిష్‌లో మహిళల పట్ల అసభ్య ప్రవర్తన..

# పోలీసుల అదుపులో 247 మంది నిందితులు




కూకట్ పల్లి ఫిబ్రవరి 22 నీలగిరి వార్త

నాంపల్లి ఎగ్జిబిషన్ నుమాయిష్–2025 సమయంలో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 247 మంది పోకిరి నిందితులను షీ టీమ్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు మహిళల భద్రత డీసీపీ తెలిపారు.జనవరి 3 నుంచి ఫిబ్రవరి 17 వరకు కొనసాగిన నుమాయిష్‌లో మొత్తంగా 37 కేసుల్లో చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు.ఇద్దరు నిందితులకు 2 రోజుల జైలు శిక్ష, 33 మందికి రూ.1,050 చొప్పున జరిమానా విధించినట్లు వెల్లడించారు. నిందితుల్లో 190 మందిని హెచ్చరికతో వదిలిపెట్టామని పేర్కొన్నారు. ప్రస్తుతం మరో 20 కేసులు విచారణ స్థాయిలో ఉన్నాయన్నారు.పట్టుబడ్డ 247 మందిలో 223 మంది పెద్దవారు, 24 మంది మైనర్లు ఉన్నారని చెప్పారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర



కూకట్ పల్లి ఫిబ్రవరి 22 నీలగిరి వార్త

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫైల్ పై సంతకం చేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధం అయినట్లు మీడియా కి మంత్రి తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్లను జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు .ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 14,236 పోస్టులను భర్తీ చేయనున్న ప్రభుత్వం తెలంగాణ లో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి ఖాళీల భర్తీ ప్రక్రియతో మరింత పటిష్టంగా పనిచేయనున్న అంగన్వాడీలు అని తెలిపిన అధికారులు కొలువుల జాతర తో తెలంగాణా లో పండుగ వాతావరణం నెలకొననుంది.

# శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ పాఠశాలలో ఘనంగా దశావతారాల ప్రదర్శన

నీలగిరి వార్త, సూర్యాపేట:-





దురాజ్ పల్లి సమీపంలో గల శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ పాఠశాల సూర్యాపేట బ్రాంచ్ నందు బ్రహ్మ విద్యలో భాగంగా దశావతారాల ప్రదర్శన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు విష్ణు మూర్తి యొక్క దశ అవతారాలను ప్రదర్శించారు. ఆ అవతారాల యొక్క ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆనంద్ విద్యార్థులకు వివరించారు. ఈ ప్రదర్శనలో చిన్నారులు మరియు వారి యొక్క తల్లిదండ్రులు ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ సూర్యాపేట బ్రాంచ్ ఇంచార్జ్ మంత్ర స్వరూప్ దాస్ స్వామీజీ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆనంద్ , డైరెక్టర్ హార్దిక్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# ఎం ఎన్ విద్యా మందిర్ స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**తరగతిగది నుండే సామాజిక సేవ స్వయం పాలన అలవాటు చేసుకోవాలి**

**విద్యార్థులను తీర్చిదిద్దేది పాఠశాలలే**

**ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా అలరించిన విద్యార్థిని విద్యార్థులు**

**చిన్నారుల వేషధారణను చూసి మురిసిన తల్లిదండ్రులు**

**ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు అడుగులు వేయాలి**

**అద్యంతం సరదాగా సాగిన సుపరిపాలన**

**ప్రతి తరగతి గదిలో సందడి చేసిన ఉపాధ్యాయులు**




దేవరకొండ నీలగిరి వార్త

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ఆ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో కనిపించడంతో పాఠశాలలో సందడి నెలకొంది. దేవరకొండ పట్టణంలోని మైనంపల్లి మెయిన్ రోడ్డు లో గల ఎంఎన్ విద్యా మందిర్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా విద్యాశాఖ మంత్రిగా, కలెక్టర్గా, జాయింట్ కలెక్టర్గా ,డీఈవోగా ఎంఈఓ గా ప్రిన్సిపాల్ గా ,వైస్ ప్రిన్సిపాల్ గా ,స్కూల్ ఇన్చార్జిగా, వ్యవహరిస్తూనే పాఠశాలల్లోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తెలుగు హిందీ ఇంగ్లీష్ లెక్కలు సామాన్య తో పాటు పిఈటి నాన్ టీచింగ్ స్టాఫ్ గా విద్యార్థినీ విద్యార్థులు చేసిన సందడి పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎం ఎన్ విద్యాసంస్థల చైర్మన్ మరియు కరస్పాండెంట్ పోలోజు నరేష్ చారి మాట్లాడుతూ ప్రాథమిక విద్య అత్యంత కీలకమైందని ఎంతటి ఎత్తుకైనా పునాదులే ప్రధానమని ప్రాథమిక స్థాయి నుండి తమ పాఠశాలలో విద్యార్థులను విద్యతో పాటు ఆటలు సాంస్కృతిక సామాజిక క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ విద్యాబోధన కొనసాగిస్తున్నామని తెలిపారు. చిన్నారులు వివిధ ఉపాధ్యాయ హోదాలలో పాఠశాలకు వచ్చిన తీరు అత్యంత సుందరంగా ఉందని తెలిపారు. విలువలు విజ్ఞానం క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను అందించేందుకు తమ పాఠశాల ముందు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ. వినయ్, విద్యాశాఖ మంత్రి గా, ఏ. వర్షిత ,కలెక్టర్ గా, ఎన్. శివప్రసాద్ ,జాయింట్ కలెక్టర్గా, ఏం. వికాస్ ,డీఈవోగా, వి. గణేష్ ,ఎంఈఓ గా, కే .నికిత, ప్రిన్సిపాల్ గా ఎండి ,మతిన్, వైస్ ప్రిన్సిపాల్ గా, ఈ, బలరాం, స్కూల్ ఇన్చార్జిగా, వ్యవహరించగా చిన్నారులకు అనంతరం బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉపాధ్యాయులంతా ఏకమై పూల రవిందర్‌ను ఎమ్మెల్సీ గా గెలిపించాలి

**- రిటైర్డ్ ఐఎఎస్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు చిరంజీవులు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఎన్నో ఏళ్ళుగా బీసీలు అగ్ర వర్ణాల జెండాలు అజెండాలు మోసేవారుగా ఉన్నారని బీసీల ఓటు బీసీలకు వేసి గెలిపించడం వల్ల అది బీసీల అభివృద్ధికి తోడ్పడుతుందని రిటైర్డ్ ఐఎఎస్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు టి.చిరంజీవులు అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ పూల రవిందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం స్థానిక జీవివి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను చైతన్యం చేసి రాజ్యాధికారం సాధించేందుకు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఏర్పడిందన్నారు. తమ ఫోరం ఆధ్వర్యంలో సమాజంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ బీసీలను చైతన్యం చేయడం జరుగుతందన్నారు. అలాగే కుల గణన కోసం పోరాడడంతో పాటు బీసీ జనాభాను తగ్గించడంతో రీ సర్వే కోసం పోరాడి విజయం సాధించామన్నారు. బీసీలు రాజ్యాధికారం చేపట్టాలని బీసీల గెలుపు రాష్ట్రాన్ని మలుపు తిప్పుతుందన్నారు. బీసీలుగా ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారని పూల రవిందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయడంతో పాటు ఇతర ప్రాధాన్యత ఓట్లను కూడా బీసీ అభ్యర్థులకే వేయాలని ఉపాధ్యాయులను కోరారు. మేధావులైన ఉపాధ్యాయులు తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలను నిరంతరం ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడుతూ గతంలో ఎమ్మెల్సీగా పనిచేసే ప్రభుత్వముతో పోరాడి ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి సాధించడంతోపాటు అనేక రకాల సమస్యలను పరిష్కరించిన పూల రవీందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ధశరథరామారావు, గాలి మురళి, భూతం యాకమల్లు, మట్టపల్లి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.



# బచ్పన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ 13వ వార్షికోత్సవం

**కన్నుల పండుగగా సాగిన వార్షికోత్సవం**

**చిన్నారుల నృత్యాలు నాటకాలు స్కిట్లతో అలరించిన పాఠశాల**

**అద్యంతం సందడి చేసిన చిన్నారులు**

**కన్నుల పండుగగా సాగిన వార్షికోత్సవ వేడుకలు**

**చైర్మన్ మేనేజింగ్ పార్టనర్స్ డైరెక్టర్స్ ప్రసంగాలు**

**పాఠశాల భవిష్యత్తు కార్య చరణ పై ప్రసంగం**

**తల్లిదండ్రుల ప్రోత్సాహం పాఠశాలకు ఎంతో అవసరం**

**ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న తల్లిదండ్రులు**

**పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులు**

**చిన్నారుల నృత్యాలతో మురిసిపోయిన తల్లిదండ్రులు**

**నాణ్యమైన విద్యా ప్రమాణులతో విద్యాబోధన**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని బచ్పన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ ప్రజ్ఞపేస్ట్ 25 13 వ, వార్షికోత్సవం శనివారం పాఠశాలలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డైరెక్టర్స్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయినీలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా ప్రారంభ ఉపన్యాసం మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ పాఠశాల 2012 లో 50 మందితో ప్రారంభించడం జరిగిందని నేడు 950 మంది విద్యార్థులతో నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో నైతిక విలువలు ధ్యానం యోగ తో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పై అన్ని కోణాల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. కరికులం కోకరికులం తోపాటు జాతీయస్థాయిలో ఎన్ సి ఆర్ టి ,సిబిఎస్ సిలబస్తో జాతీయస్థాయిలో విద్యార్థినీ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం కోసం పాఠశాల ఉపాధ్యాయిని బృందం అనునిత్యం విద్యార్థుల భవిష్యత్తు కోసం క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఐఐటి కమ్యూనికేషన్ స్కిల్స్ ఎప్పటికప్పుడు పెంపొందించుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు అనునిత్యం పిల్లలే యొక్క సంరక్షణ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారతదేశంలో 200 పైగా బ్రాంచ్ లో ఉన్నటువంటి పాఠశాల కావడంతో మాస్టర్స్ అవార్డ్స్ ను ఐదు రకాలుగా విభజించడం జరిగిందని అందులో 250 స్కూల్స్ ఉన్నాయని తెలంగాణలో ఉన్నటువంటి స్కూళ్లలో సోషల్ మీడియాలో దేవరకొండ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ అవార్డును పొందిందని వచ్చే నెలలో అవార్డు పాఠశాల తీసుకోనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ గుదేటి జంగయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ బండారు నిచ్చల, చైర్మన్ ఇల్లందుల శ్రవణ్ కుమార్, డైరెక్టర్స్ వాస వెంకటేశ్వర్లు, మోర అశోక్, పోలా శ్రీను, ఎచ్చ శ్రీనివాసులు, ఆలంపల్లి మురళి, తో పాటు ఉపాధ్యాయినీలు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా అశోక్ ఏకగ్రీవ ఎన్నిక



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 22:

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుల యూనియన్ సమావేశంలో అశోక్ ను మెదక్ విద్యుత్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం యూనియన్ సమావేశం ఓరం సత్య నారాయణ ఆధ్వర్యంలో మెదక్ డివిజన్ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఓరం సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కంపెనీ అధ్యక్ష కార్యదర్శుల అనుమతి మేరకు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా అశోక్ ని నియమించడం జరిగిందని తెలిపారు,ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు నాపై నమ్మకంతో జిల్లా గౌరవ అధ్యక్ష పదవిని ఇచ్చిన సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూన్నానని అదేవిధంగా మెదక్ డివిజన్ యూనియన్ సభ్యులకు తూప్రాన్ డివిజన్ యూనియన్ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని అశోక్ తెలియజేశారు.

## విద్యారంగంలో సేవ చేస్తున్న నరేందర్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలి

**మెదక్‌ను చార్మినార్ జోన్ లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తా**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 22:

మెదక్,కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా 30 సంవత్సరాలుగా విద్యారంగం లో సేవ చేస్తున్న నరేందర్ రెడ్డి విద్యావేత్తకు అవకాశమిచ్చిం దని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరు నరేందర్ రెడ్డిని పట్టభద్రులంతా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.మెదక్ ను చార్మినార్ జోన్ లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని దామోదర హామీ ఇచ్చారు. శనివారం మెదక్ లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్ లో పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకమన్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనల్లో ఒక్కో హామీ అమలు చేస్తున్నామని తెలిపారు.జాబ్ క్యాలెండర్ అమలుచేస్తామని చెప్పి 56 వేల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు.కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందని, దేశంలో ఎన్నో చట్టాలు తెచ్చిందని గుర్తు చేశారు.30 ఏండ్లు గా విద్యా రంగంలో నరేం దర్ రెడ్డి సేవ చేస్తున్నారని మన అభ్యర్థి నరేందర్ రెడ్డి గొప్ప విద్యావేత్త అని గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపైన ఉందని సూచించారు.ఆరు మసాల్లో ఎస్సి వర్గీకరణ పై క్యాబినెట్ అమోధించి అసెంబ్లీ తీర్మానం చేశామని చెప్పారు. మెదక్ ను చార్మినార్ జోన్ లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తా సానుకూల నిర్ణయం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 27 న జరిగే గ్యాడ్యూయేట్స్ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించా లని మంత్రి కోరారు. జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనకు ఈ ఎన్నిక నిలువుటద్దమని అన్నారు. ఇది మనకొక ఛాలెంజ్ అని గ్యాడ్యూయేట్స్ కు ఎవరికి ఓటేయాలో తెలుసన్నారు.

బిఆర్ఎస్ వాళ్ళు బీజేపీకి మద్దతు ఇస్తున్నారని,కేంద్ర బడ్జెట్ లో ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి రాష్ట్రానికి (గాడిద గుడ్డు) తెచ్చింద్రని ఎద్దేవా చేశారు.ఈ ఎన్నికల్లో బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలన్నా రు.ఈ సీటు పై అదిష్టానం దృష్టి ఉందని, నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు మంత్రి సూచించారు.మెదక్ ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడు తూ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని అన్ని వర్గాల ప్రజలకు ఆయన అండగా ఉంటాడని సేవాగుణమున్న వ్యక్తిని ఎన్నుకోవాలని పట్టబద్రులకు సూచించారు. ఎమ్మెల్సీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా పనిచేస్తానని, నిరుద్యోగులకు ఉద్యోగ ఆహార భద్రత అందిస్తానన్నారు. సొంత నిధులు మూడు లక్షల రూపాయలతో ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు అందిస్తానని, మెదక్ జిల్లాలో ఆల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఉచిత విద్య కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మెదక్ ప్రజలకు యూనివర్సిటీ విద్యను అందుబాటులోకి తీసుకొస్తానని తెలిపారు. పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,సీనియర్ నాయకులు ఆవుల రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సుప్రభాత రావు,ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి,రామచందర్ గౌడ్,హాఫిజ్ ఉద్దీన్,రమేష్ రెడ్డి, జీవన్ రావు,యాదగిరి, వెంకటరమణ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టబద్రుల ఎన్నికలలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి సిపిఐ,ఏఐఎస్ఎఫ్ మద్దతు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో. సిపిఐ ఏఐఎస్ఎఫ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టబద్రుల ఎన్నికలలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఉట్కూరి. మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్. పట్టబద్రుల అభ్యర్థి ఆయనకు భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ నిర్వహిస్తున్నందున పట్టభద్రులు పొందిన వారు ఆయన అనేక విద్య సమస్యలు సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నరేందర్ రెడ్డి ని కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ పూర్తిగా మద్దతివ్వడం జరుగుతుంది. అందులో భాగంగా విద్యారంగంపై అనుభవం ఉన్న నరేందర్ రెడ్డి ని గెలిపించాలని పట్టబద్రులు ఆలోచించి నరేందర్ రెడ్డి కి భారీ మెజార్టీతో ఒకటో నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ఏ ఐ ఎస్ ఎఫ్ భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ పట్టబద్రులకు తెలియపరుస్తాను. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహా కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ నిఖిల్ సంపత్ జస్వంత్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై.అశోక్ కుమార్‌కి ఎం సి పి ఐ యు పార్టీ పూర్తి మద్దతు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రజాసంఘాల ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ మాట్లాడుతూ కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి టీఎస్ యుటిఎఫ్ 0బలపరిచిన టి పి టి ఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్ ఎర్రగుంటకి పార్టీ పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన అన్నారు. అశోక్ కుమార్ రిటైర్డ్ ఉపాధ్యాయుడుగా ఎటువంటి వ్యాపారం లేని వ్యక్తిగా ఉన్నాడని రేపు రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీగా గెలుపొందితే పేద ప్రజల పక్షాన అసెంబ్లీలో మాట్లాడే గొంతుక మరియు ఉపాధ్యాయ సమస్యలపై అనేక ఉద్యమాలు చేసినటువంటి అనుభవాల వ్యక్తి ఇతర ఎమ్మెల్సీలుగా పోటీ చేసే వ్యక్తులు ఒకరు వ్యాపార రీత్యా మరొకరు రియల్ ఎస్టేట్ చేస్తూ ఉపాధ్యాయులుగా కొనసాగుతున్నారు ఎమ్మెల్సీగా అశోక్ కుమార్ ని గెలిపిస్తే ఇక యువతకు నిరుద్యోగులకు ప్రయాణం చేకూరుతుందని ఆయన అన్నారు అందుకే సామాజిక న్యాయం తో ఉన్న ఎంసీపి పార్టీ ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు రమేష్ భాస్కర్ నరేందర్ కృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఇరిగేషన్ లస్కర్ హెల్పర్లు వినతి పత్రాన్ని అందజేశారు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ డివిజన్ 1 ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లస్కర్ అండ్ హెల్పర్ ఉద్యోగుల కు ఆగస్టు 10 2023 రోజు నుండి ఉద్యోగాలు నిర్వహిస్తున్నప్పటికీ 8 నేలలు సప్లమెంటరీ జీతాలు రావడంలేదని మా యొక్క కుటుంబాలు ఆర్థికంగా వెనుక పడ్డామని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు మేము 12 మందిని ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం నిర్వహిస్తున్నామని గత 8 నెలల సప్లమెంటరీ జీతాలు ప్రభుత్వ నుండి వస్తలేవని అవి పెండింగ్లో పెట్టారని మాకు తగు న్యాయం చేసి జీతాలు ఇప్పించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వ విప్ కు ఉద్యోగులు తమ గోడును చెప్పుకున్నారు చాలా మందిమి నిరుపేదలమని పని చేస్తే గాని పూట గడువని కుటుంబాలు అని తెలిపారు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నామని ఇప్పటికైనా మా జీతాలు ఇప్పించి మాకు న్యాయం చేయాలని కోరారు తప్పకుండా నా వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాళ్లకు తెలిపారు ఈకార్యక్రమంలో బాబు ఎండి మబ్దుల్ శంకరయ్య శ్రీనివాస్ రాజయ్య లక్ష్మయ్య ముంతాజ్ మారుతి రవి ప్రకాష్ విట్టల్ రాజయ్య అమిత్ తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో పట్టభద్రుల పిలుపు ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

**న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 22:

ఉమ్మడి మెదక్ జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లాలోని గుల్షన్ క్లబ్ వద్ద నిర్వహించిన సమావేశం లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్,నిజాంబాద్,అదిలా బాద్,కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కొరకై వివిధ గ్రామాల్లో మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, ప్రముఖ నాయకులు,యువ నేతలు, పట్టబద్రులు,టీచర్లు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని పట్టభద్రుల, టీచర్ల సంక్షేమం కోసం ఉపయోగించుట కొనకై విస్తృత ప్రచారాన్ని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ కి అర్థమయ్యే విధంగా ప్రచారం విజయ వంతంగా ముగించుకొని మెదక్ గుల్షన్ క్లబ్‌లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమక్షంలో ప్రముఖ పట్టబద్రుల నాయకుల సమక్షంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇందిరా గాంధీ గెలుపుకు నాంది పలికిన పలు గ్రామాల్లో పర్యటన చేస్తూ ఉంటే పట్టభద్రుల యొక్క స్వాగతం, నాయకుల యొక్క స్వాగతం, ఉమ్మడి మెదక్ , నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి ఘన విజయానికి సంకేతం పలుకుతున్నట్టుగా, గ్రాడ్యుయేట్ల యొక్క భవిష్యత్తుకు బంగారు బాట చూపుతున్న విధంగా అనిపించిందని తెలియజేస్తూ, ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ రెండవ సంఖ్యపై ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అందర్నీ పేరుపేరునా కొనియాడారు.ఈ యొక్క ప్రచారంలో భాగంగా పాల్గొన్న పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్,మెదక్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య మాదిగ, మాజీ సర్పంచులు వెంక గౌడ్, గుట్ట కిందిపల్లి లక్ష్మణ్ యాదవ్, మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంగ మోహన్ గౌడ్,యువ నాయకులు జయరాజ్, ఆంజనేయులు,సాయిబాబా గౌడ్ పట్టబద్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగాలి

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 22:

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం రోజు ఈనెల 27 వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేం దుకు అవసరమైన ప్రణాలికల తో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్.అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అధికారులు బందోబస్తు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని క్షేత్రస్థాయిలో పోలీస్ స్టేషన్లో పోలింగ్ బూతుల వద్ద పరిస్థితుల వివరాలను సేకరించాలని సూచించారు. మెదక్ జిల్లాలో 21 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని వాటికీ ఆయుధాలు కలిగిన 8 రూట్ మొబైల్ పార్టీలు విధులు నిర్వహిస్తాయని అన్నారు.

అదేవిధంగా డీస్పీ ల ఆధ్వర్యంలో క్యూ ఆర్ టి లు, స్ట్రైకింగ్ ఫోర్స్ లు,ఎల్లపుడు పోలింగ్ స్టేషన్స్ కు అందుబా టులో ఉంటాయి అని అన్నారు.అదేవిదంగా 26 తేదీన జరగబోయే ఏడుపాయల వన దుర్గామాత జాతర సందర్బంగా సూచనలు చేసారు.ట్రాఫిక్ నియంత్రణ ట్రాఫిక్ డైవర్షన్ పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

శివరాత్రి సందర్భంగా భక్తులు ఏడుపాయల ప్రాంగణంలోనే నిద్రిస్తారు కాబట్టి రాత్రి సమయంలో మఫ్టీ పార్టీలు, క్యూఆర్టి పార్టీలు,ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండ చూడాలని అన్నారు.స్నానపు ఘాట్ల వద్ద అతిఉత్సహంతో కొందరు లోతు ప్రదేశాలకు వెళ్లడానికి ప్రయత్నిస్తారు కాబ్బటి వాళ్ళని హెచ్చరించి ప్రమాదాలను నివారించాలి. ఆకతాయిల చర్యలను నివారించడానికి షీ టీం బృందాలు,మఫ్టి పార్టీలు ఎల్లప్పుడు నిఘా ఉంచాలని అధికారులకు చెప్పారు.

## సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిని శాసనమండలికి పంపిచాలి

**- మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి...**

**- మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో విస్తృతస్థాయిలో ప్రచారం చేపట్టిన...**

**- స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

(మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం / అంబేద్కర్ చౌరస్తా ) తెలంగాణ విద్యా విధానంలో మార్పులు తేవాలంటే విద్యావేత్తతోనే సాధ్యమని, సామాజిక స్పృహ ఉన్న వ్యక్తికి మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించి శాసనమండలికి పంపించి కొత్త రాజకీయానికి తెర తీయాలని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. శనివారం ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల్లో వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలలో విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించి..

అనంతరం ప్రజా సంఘాలు, మాజీ ప్రజాప్రతినిధులు ప్రయివేట్ పాఠశాలాల ఉపాధ్యాయుల, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో ముచ్చటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...

అగ్రవర్ణాలకు, అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని అన్నారు. విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయలు దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగుతున్నారని, పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మెదక్, నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ జిల్లాలో ఉండే ప్రతి పట్టభద్రుడు నిజాయితీ గల సామాజిక స్పృహ ఉన్న అభ్యర్థిని ఎన్నుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మహేందర్ రావు, రాజేశ్వర్ రావు, జెకె, ఉద్యగులు గ్రాడ్యుయేట్స్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా నేడే కరీంనగర్‌లో పట్టభద్రుల సింహగర్జన




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మెదక్, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ఆదివారం కరీంనగర్ లో పట్టభద్రుల సింహగర్జన సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాస్, అజయ్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించిన 53 ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరౌతారని వారు తెలియజేశారు. సాయంత్రం 4 గంటలకు.. కరీంనగర్ లోని గీతాభవన్ దగ్గర ఉన్న సర్కస్ గ్రౌండ్ లో ఈ సభ జరుగుతుందని.. నాలుగు ఉమ్మడి జిల్లాల నుంచి వేలాదిగా పట్టభద్రులు తరలివచ్చి ప్రసన్న హరికృష్ణకు సంఘీభావం తెలియజేయాలని వారు కోరారు. తను నిస్వార్థంగా పట్టభద్రుల న్యాయపరమైన విధానాల కొరకై, వారి సమస్యల పరిష్కారం కొరకై పోరాడానికై తన ఉద్యోగ జీవితంలో మిగిలి ఉన్న తన 19 సంవత్సరాల సర్వీసు ని కూడా తృణపాయంగా వదిలిపెట్టుకొని ప్రసన్న హరికృష్ణ ప్రతి ఒక్క పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ప్రత్యర్థుల గుండెల్లో సింహంగా సింహ గర్జన చేస్తూ నేడు జరగనున్న సమావేశానికి అన్ని జిల్లాల నుండి పట్టబద్రులు సంఘీభావం తెలిపి సభను విజయవంతం చేయడానికి తరలివస్తున్నారు.

## బోయినిపల్లి అంగన్వాడి సెంటర్ లో ఈసీసీఈ డే కార్యక్రమం

**సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బోయినిపల్లి మండల అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ బోయిన్పల్లి సూపర్వైజర్ నిర్మల మరియు అంగన్వాడి టీచర్ భవాని ఆధ్వర్యంలో ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించారు ప్రతినెల నాలుగో శనివారం రోజున ఇట్టి ప్రోగ్రామ్ ను అన్ని అంగన్వాడి కేంద్రంలలో నిర్వహిస్తామని తెలిపారు పిల్లల పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భవాని పిల్ల తల్లులు గర్భిణీ స్త్రీలు పిల్లలు అయా తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల ఎంపీ నిధులతో మోరంగపల్లిలో సిసి రోడ్లు ప్రారంభం

### బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోనీ మోమిన్ పేట్ మండలం మోరంగపల్లి గ్రామంలో, భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో 10 లక్షల నిధులు మంజూరుతో సిసి రోడ్లు ప్రారంభించిన, భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబర్ "వడ్ల నందు" . ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు భుజంగ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, బూత్ అధ్యక్షులు మహేందర్, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు, ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక యాప్

### శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తమ చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ సాయంతోనే ప్రజలు వారి సమస్యలపై తమకు పిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఇంచార్జ్ మాధవ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి మాధవ రెడ్డి పేరుతో ప్రత్యేక యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ప్రజలు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, జనసేన టీమ్‌తో నేరుగా సంప్రదించవచ్చని, తమ సమస్యలను తెలియజేసి, అవి జనసేన కోర్ టీమ్‌కు నేరుగా చేరేలా చేయవచ్చని మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు ,హాఫీస్పేట్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్ కొండాపూర్ డివిజన్ అధ్యక్షులుసుధాకర్, కోఆర్డినేషన్,శ్రవణ్ కుమార్,రవి తేజ, పాల్గొన్నారు.

# మానవ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### వేములవాడలో హెచ్ఆర్సీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య..





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణలో మానవ హక్కుల పై న్యాయవాదులు న్యాయమూర్తులతో పాటు ప్రజలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య అన్నారు. శనివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ హక్కులపై అవగాహన లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి రక్షణ కల్పించడానికే మానవ హక్కుల కమిషన్ ఏర్పడిందని తెలిపారు. హక్కులను కాలరాసే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మానవ హక్కుల కమిషన్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ విద్యాసాగర్ రావు పొత్తూరు అనిల్ కుమార్ గొంటి శంకర్ మాదాసు దేవయ్య లింగాల నారాయణరావు జి శ్రీనివాస్ బొజ్జ నరేష్ సుదర్శన్ నాగేంద్రబాబు జనార్దన్ మహిళ న్యాయవాదులు అన్నపూర్ణ సుజాత తో పాటు తదితరులు ఉన్నారు.

# అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

శేరిలింగంపల్లి . నీలగిరి వార్త



మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ కాలనీ వాస్తవ్యులైన నడిగడ్డ తాండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాటి వేణు జనరల్ సెక్రెటరీ పత్తి భాషా శివ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం యాదగిరి మండలం గురుమిట్టల్ ఇంద్ర నగర్ కాలనీ లో నివసిస్తున్న బేడ బుడగ జంగాల మహిళలపై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవాస్త ఎల్లప్ప. లక్ష్మి కూతురైన శమమ్మ వయస్సు 15 సంవత్సరాలు సిరిగిరి భీమప్ప. ఎల్లమ్మ కూతురైన సాయమ్మ వయసు 20 సంవత్సరాలు. వీరి వృత్తి రీత్యా ప్రతిరోజు చిత్తు కాగితాలు ప్లాస్టిక్ బాటిల్స్ ఏరు కొంటూ జీవనం కొనసాగిస్తున్నారని. జీవనాధారం కొరకు ప్రతిరోజు పోయే విధంగా ఇద్దరు ఆడపిల్లలు వెళ్లిన చోట ఆరుగురు మృగాలు వీరిని చెట్లపొదల్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేసి హత్య చేసి చెరువులో పడవేసి పరారయ్యారు ఇప్పటికీ పది రోజులు అవుతున్న కర్ణాటక ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని వెంటనే దుండగులను అరెస్టు చేసి ఎన్కౌంటర్ లేదా ఉరి శిక్ష తీయాలని బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు రాష్ట్ర జనరల్ సెక్రటరీ పత్తి భాషా శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో కప్పెర జంగయ్య, కడమంచి సంపత్, కళ్లెం ఫకీర్, కడమంచి నరేష్ ,కళ్లెం భాస్కర్, కుమారి యాదగిరి ,కళ్లెం గురప్ప, కడమంచి రాములు, వానరాశి అఖిల్ ,సిరిపాటి ప్రశాంత్, తూర్పాటి మచ్చ గిరి, కడమంచి నాగార్జున్, రేవెల్లె రాంబాబు, కళ్లెం మచ్చగిరి,కళ్లెం బాబు, కళ్లెం శోభన్ బాబు, చల్లా ప్రభాస్,కడమంచి సంపత్, కడమంచి శివ, వేముల రమేష్ ,చల్లా నవీన్ ,కొండపల్లి సాయి, కడమంచి సుమంత్,కొండపల్లి సమ్మయ్య ,మోతే సంపత్, చాలా యాకమ్మ ,పత్తి లావణ్య, పస్తం అంజమ్మ , కళ్లెం బాబు, దుదుకూరి నరసింహా ,
దుద్దుకూరి ప్రకాష్, పొన్నగంటి నాగార్జున,సిరువాటి ఎల్లప్ప, చల్లా మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎం సి ఎస్ సి ఎల్ చెర్మెన్‌గా ఘన సన్మానం

శేరిలింగంపల్లి



బి . జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించడం సంతోషం . జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముది రాజ్ మాట్లాడుతూ ముదిరాజులు కూడా బీసీలే బీసీల ఉద్యమంలో అన్ని విధాల నేను సహకరిస్తానని న్యాయపోరాటంలో బీసీలకు సహాయం చేస్తానని వాగ్దానం చేయడం జరిగింది బేరి రామచంద్ర యాదవ్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సేవలను గుర్తించుకొని భవిష్యత్తులో కూడా మీ సేవలు అవసరమని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి న్యాయపోరాటం చెయక తప్పదని రాజకీయంగా సామాజికంగా అన్యాయానికి గురి అయి అన్ని విధాల పేదరికంలో మగ్గుతున్న బీసీ కులాలకు రాజ్యాంగపరంగా న్యాయం చేయాలని జ్ఞానేశ్వర్ ద్వారా ముఖ్యమంత్రి కి తెలియజేయాలని సందేశం పంపడం జరిగింది. ముదిరాజ్ సంఘాలకు మరియు బీసీలను కలుపుకొని అన్ని విధాల న్యాయం జరిగేటట్టు ముఖ్యమంత్రికి ఒప్పించి ప్రభుత్వం ద్వారా బడ్జెట్లోనూ విద్య వైద్యం ఉపాధి ఉద్యోగాల్లోనూ సహాయం చేయాలని ప్రభుత్వానికి సిఫారసుచేయాలని కోరడం జరిగింది. జ్ఞానేశ్వర్ కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చి బీసీ కులాల అందరికీ ఏ విధంగా అన్యాయం జరుగుతుందో వివరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ తో పాటు సన్మానంలో జంగయ్య యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, రాఘవేందర్ గౌడ్, రజక సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం పద్మశాలి సంఘం బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు పాల్గొనడం జరిగింది.

# కేటీఆర్, కవితను కలిసిన రవీందర్ యాదవ్

**తిరుమల శ్రీవారి ప్రసాదాలు అందజేత**

**భవిష్యత్ లో మంచి అవకాశం వస్తుందన్న నేతలు**

**శేరిలింగంపల్లిపై త్వరలోనే దృష్టి పెట్టుతామని వెల్లడి**

**ఏ ఎన్నిక జరిగినా భారాసదే విజయం**

**ఎంత మంది నేతలు వెళ్లిన శేరిలింగంపల్లిలో భారాసకు దిరుగులేదు**

**బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు. శనివారం తిరుమల శ్రీవారి ప్రసాదాలను కేటీఆర్, కవితకు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు, పరిస్థితులపై రవీందర్ యాదవ్ ను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో రవీందర్ యాదవ్ కు సముచిత స్థానం దక్కుతుందన్న హామీని ఇచ్చారని ఆయన వెల్లడించారు. అలాగే తిరుమల శ్రీవారిని బీఆర్ఎస్ విజయం సాధించేలా, మళ్లీ కేసీఆర్ సీఎం అయ్యేలా చూడాలని కోరుకున్నట్లుగా కేటీఆర్, కవితకు రవీందర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై పోరాడాలని కేటీఆర్ ఆయనకు సూచించారు. ఉద్యమకారులకు, యువతకు కేసీఆర్ ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లుగా గుర్తు చేసినట్లుగా వెల్లడించారు. శేరిలింగంపల్లిలో భారాసను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నట్లుగా ఆయన చెప్పారు. త్వరలోనే నియోజవర్గంపై పూర్తి దృష్టి సారించనున్నట్లుగా తెలిపారు. దీనిపై గతంలోనూ కేటీఆర్ తో చర్చించిన రవీందర్ యాదవ్.. తాజాగా నియోజకవర్గ పరిస్థితులపై వివరించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో గులాబీ జెండా విజయకేతనం ఎగరేయబోతుందని వెల్లడించారు. ఎంత మంది నేతలు పార్టీలు మారినా ప్రజలు భారాస వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ పాలనపై ప్రజలు అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని, కేటీఆర్, కవిత నాయకత్వంలో హైదరాబాద్ ను విశ్వనగరాల సరసన, తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతారని రవీందర్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రంజాన్ ఉపవాసం దీక్షల నేపథ్యంలో సౌకర్యాలను ఏర్పాటు చేయాలి



### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో ప్రభుత్వ పరంగా చేపట్టే సౌకర్యాలను ముందస్తు ఏర్పాట్లతో సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎస్పీ తో కలిసి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ప్రారంభం సందర్భంగా త్రాగునీరు, శానిటేషన్, నిరంతర విద్యుత్ సరఫరా, వీధి లైట్లు, తదితర ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, త్రాగు నీటి సమస్య తలెత్తకుండా నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. ప్రతీ సంవత్సరం చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అదనపు నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు తెలిపారు. నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కి సూచించారు. రంజాన్ పండగ నేపథ్యంలో అదనంగా అవసరాల మేరకు పాల సరఫరాల అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వంటగ్యాస్ అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు చక్కెర అదనపు కోటా సరఫరా చేయాలని పౌర సరఫరాల అధికారులకు తెలిపారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలోని మసీదుల వద్ద శాంతి భద్రతలను పోలీసు యంత్రాంగం పర్యవేక్షిస్తుందనీ తెలిపారు. పండుగ నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. సుహృత్ భావంతో పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. మత పెద్దలు మాట్లాడుతూ, తెల్లవారు జామున ప్రార్థన సమయానికి ముందే నీటి సరఫరా చేయాలనీ కోరారు. మసీదుల వద్ద షేడ్ నెట్ లను, వీడిలైట్ లను ఏర్పాటుచేయాలని కోరారు. పండుగ సామానులు కొనుగోలుకు రాత్రి వేళల్లో దుకాణాలు ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పి చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దేవేందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వీనుల విందుగా అలరించిన కళ్యాణి మ్యూజిక్ అకాడమీ అన్నమ స్వరార్చన



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

డా. శోభా రాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరుగుతున్న అన్నమ స్వరార్చనలో భాగంగా శ్రీ కళ్యాణి మ్యూజిక్ అకాడమీ "గణేశ పంచరత్నము, చూడరమ్మ సతులాల, భోపాళి రాగం, అదివో అల్లదివో, అమృత వర్షిని రాగం, పిడికిట తలంబ్రాల, జగడపు చనవుల జాజర, సిరుత నవ్వులవాడె సిన్నెక్క, బ్రహ్మమొక్కటే" అనే బహుళ ప్రాచుర్యం పొందిన అన్నమయ్య సంకీర్తనలు భక్తితో పాడగా వారి సితార శిష్య బృందం " బి. శారద, ఎస్. నిర్మల శ్రీ, కుమారి ఎస్. రిషిక, డి. రవి తేజ, కుమారి వై. నందిత, శ్రీమతి. జి. ఎన్. ఏ. కాత్యాయని, శ్రీమతి బి. శ్రీదేవి, కుమారి ఏ. సంవిధ" సితారతో అలరించగా, వీరికి "బి. వి. రమణ మూర్తి, జగన్ దత్తు, డి. స్వాతి, మనోజ్ మోహంటి" సంయుక్తంగా తబల మీద వాయిద్య సహకారం అందించారు. కాగా, వీరి స్వరార్చన మాధుర్యానికి బి. మణి, ఆనంద్ చక్కని వ్యాఖ్యానాన్ని అందించి అందరి ప్రశంసలు పొందారు.కళాకారులను అన్నమాచార్య భావనా వాహిని సంస్థ నిర్వాహకులు లక్ష్మీ జ్ఞాపికలతో సత్కరించారు.
చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి అంగనలీరే మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ జరిపారు.

# ప్రతి ఒక్కరు చికెన్ తినొచ్చు

### కే బి ఎన్ చికెన్ యాజమాని - ఖలీల్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కొండాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ హఫీస్ పెట్ మెయిన్ రోడ్ లో వెన్ కబ్ చికెన్ వారు ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు కార్యక్రమంలో కేబీఎన్ చికెన్ యాజమాని ఖలీల్ పాల్గొని మాట్లాడుతూ . చికెన్ తినకూడదని దుష్ప్రచారం చేస్తున్నారని తద్వారా పౌల్ట్రీ రైతులకు డీలర్లకు డిస్ట్రిబ్యూటర్లకు కార్మికులకు చికెన్ షాపు వారికి ఎంతో అన్యాయం జరుగుతుందని చికెన్ 70 నుండి 90% ఉడికించిన చికెన్ లో ఎలాంటి వైరస్ ఉండదని ఇది ప్రజలు గమనించాలని సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లలో వచ్చే వదంతాలు నమ్మొద్దని ఆయన అన్నారు ,

# పగడాల కాళీ ప్రసాద్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాజు బలవంతుల

కూకట్ పల్లి ఫిబ్రవరి 22 నీలగిరి వార్త



పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల కాళీప్రసాద్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పిన బిజెపి మాజీ మండల అధ్యక్షుడు బలవంతుల రాజు ఈ సందర్భంగా బలవంతుల రాజు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పగడాల కాళీ ప్రసాద్ రావు ఎమ్మెల్యేగా కావడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బలవంతుల శ్రీకాంత్ గుండెబోయిన అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో వ్యక్తికి రిమాండ్

### ఎల్లారెడ్డి ఎస్ఐ బుజ్జ మహేష్ కుమార్.



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలంలోని దేవునిపల్లి మరియు కొట్టాల గ్రామాల్లో గత సంవత్సరం డిసెంబర్ నెల 16వ తారీకు అర్ధరాత్రి ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనం చేసినారు అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు దర్యాప్తు ప్రారంభించి ఇట్టి దొంగతనానికి పాల్పడిన వారు జ్ఞాన్ సింగ్ మెదక్ వాసి మరియు మరో ఇద్దరు గుజరాత్ వ్యక్తులు కలిసి దొంగతనాలు చేసినారని పోలీసులు గుర్తించినారు. దర్యాప్తులో భాగంగా మొదటి నేరస్థుని జ్ఞాన్సింగ్ ని పట్టుకొని విచారించగా నేరం అంగీకరించినాడని, ఇతని వద్ద నుంచి సుమారు 50 తులాల వెండి ఆభరణాలు స్వాధీన పరచుకోవడం జరిగిందని. అతన్ని కామారెడ్డి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్ విధించినారు అని ఎల్లారెడ్డి ఎస్ఐ గారు తెలిపినారు.

## శ్రీ కేదారేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ కె.వినోద్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఈ నెల 25 నుండి 27 వరకు వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా రాజన్న ఆలయ అనుబంధ అలయమైన శ్రీ కేదారేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులసౌకర్యాలను ఈఓ కె వినోద్ ఈరోజు ఆలయ ఉద్యోగులతో కలసి పరిశీలించారు ఈ నేపథ్యంలో జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని అధికారులను సూచించారు. వీరి వెంట ఏఈ రామ్ కిషన్ రావు పర్యవేక్షకులు వెంకటప్రసాద్ రావు సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ రావు ఉన్నారు.

## పట్టభద్రులతో చారవాణిలో మాట్లాడిన ఎమ్మెల్యే: మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని కొక్కొండ గ్రామంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ప్రచారానికి వెల్లిన మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ పట్టభద్రులతో చరవాణిలో మాట్లాడుతూ.(ఆల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ రెడ్డిని మొదటి (1) ప్రాధాన్యతగా మీ అమూల్యమైన ఓటు వేయాలని నరేందర్ రెడ్డి విద్యావేత్త, ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య నందించిన నరేందర్ రెడ్డిని ప్రోత్సహించాలని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి (అల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి సీరియల్ నెంబర్ రెండుబి మొదటి (1) ప్రాధాన్యతగా మీ అమూల్యమైన ఓటు వేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.ఈ ప్రచారంలో కొక్కొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు అనిల్, రామనంద్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, భిక్కనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, చింతల శంకర్, అడవి లింగాల శ్రీనివాసరెడ్డి, వెల్లుట్ల సంతోష్ కుమార్, కొక్కొండ బాల్ రాజు, జీవన్ గౌడ్, నర్సింలు, ప్రవీణ్, సంతోష్ తదితరులున్నారు..

## తల్లిద్రండులు లేని అమ్మాయి పెళ్లి కి అండగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

హైదరాబాద్ లోని నాగోల్ లోఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో బీరప్ప గడ్డ ఉప్పల్ కి చెందిన ( పద్మశాలి) సామాజిక వర్గం శ్రీ వాణీ వివాహం కోసం పుస్తె, మెట్టెలు, చీర,గాజులు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ , అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఐ వి ఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా కుల, మత భేదాలకు అతీతంగా 8 వేల మందికి పైగా అనేక పేద మరియు అగ్రవర్ణ పేదల అమ్మాయిల వివాహానికి పూస్తే మట్టెలు, చీర , గాజులు అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘుపతి రెడ్డి గారు . శ్యామ్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 26న ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సంస్కృతి సమ్మేళనం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఫిబ్రవరి 26న ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ హయగ్రీవ చారి గ్రౌండ్స్ లో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం సంబంధించిన పోస్టర్ ను శనివారం 21వ డివిజన్ బిజెపి పార్టీ శ్రేణులు పోస్టర్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమాలలో ఉదయము సహస్ర లింగార్చన సిఎస్ రంగా రాజన్ ప్రవచనము స్వామి ప్రణవానంద దాస్ గీతా సార ప్రవచనము జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు శివ కవిత్వ ప్రసంగం దేశపతి సాహిత్య కళావైవ ఉపదేశం సమ్మయ్య యక్షగాన సాహిత్య సందేశం ప్రముఖ పాటల రచయిత అనంత శ్రీరామ్ దేశభక్తి సందేశం అత్యంత ప్రాచీన యుద్ధ కళా కాకతీయ కళావైవ పత్రిక ప్రతీక పేరడ శివతాండవ ప్రదర్శన లింగత్వ సమయంలో సప్త హారతి ఆధ్యాత్మిక సాంస్కృత సామాజిక క్రీడాకాల సేవ ఇత్యాది రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న ఓరుగల్లు విశిష్టత ను చాటుతూ కృషి చేస్తున్న కళాకారులకు కాకతీయ పురస్కార ప్రధానోత్సవం ప్రముఖ సినీ గాయకులు కృష్ణ ,తెలంగాణ మట్టిపాటల మకరందం మట్ల తిరుపతి, పల్లె పాటల పూదోట గాయని శిరీష సత్యభామ స్వాతి పల్లె పాటలకు ప్రాణం పోస్తున్న భిక్షమమ్మ ,అనిత యాదవ్ సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులచే దేశభక్తి దైవభక్తి గేయా నుత్యాల ప్రదర్శన నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో భాగం హరి నాగరాజు బొమ్మగాని శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బంది సామాగ్రిని తీసుకెళ్లాలి



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజక వర్గం ఏం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణకు కేటాయించిన సిబ్బంది సకాలంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని ఎన్నికల మెటీరియల్ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రైసిడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులకు రెండవ దశ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది సకాలంలో ఎన్నికల సామాగ్రి తీసుకునేందుకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని, ఎన్నికల సామాగ్రి సేకరించి పరిశీలించుకోవాలి తెలిపారు. ఎన్నికల విధులకు హాజరుకాని సిబ్బంది పై ఎన్నికల నియమావళి మేరకు సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఏమైనా సందేహాలు, సమస్యలు, ఇబ్బందులూ ఉంటే శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు . ఈ శిక్షణ సమయంలో బ్యాలెట్ బాక్స్ సీలింగ్ ప్రక్రియ ప్రాక్టికల్ గా నిర్వహించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణ పై మాస్టర్ శిక్షకులు శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై అవగాహన ఉన్న వారికి అవకాశం ఇవ్వండి

### ప్రసన్న హరికృష్ణ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సమాజంపై పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలిని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. శనివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఉదయం ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్లో, పాలిటెక్నిక్ గ్రౌండ్లో వాకర్స్తో ములాకత్ అయ్యారు. పట్టణంలోని పలు విద్యాసంస్థలను సందర్శించారు.భోదన్ పట్టణంలో పలు విద్యాసంస్థలను సందర్శించి పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. నిజమాబాద్లోని హెూటల్లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసన్న హరికృష్ణ మీ అందరి కుటుంబ సభ్యుడు. సమాజం పట్ల, పట్టభద్రుల సమస్యలపై ఎవరికి అవగాహన ఉన్నది. ఎవరికి స్పష్టత ఉన్నది అన్న విషయాన్ని గుర్తించి వారికి ఓటు వేయండి. మీరందరు గ్రాడ్యుయేట్స్ మీకు మీ సమస్యలు ఏమిటో తెలుసు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. గత 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రోఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రులకు సరైన న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల బరిలో నిలిచి మీ ముందుకు వచ్చాను. నిరుద్యోగుల సమస్యల పై స్పష్టత,అవగాహన ఉన్న వ్యక్తిగా, పది లక్షల మంది స్టూడెంట్స్తో అనుబంధం పెంచుకున్న వ్యక్తిగా, రాష్ట్రంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రావాడానికి కృషి చేసేన వ్యక్తిగా నాకు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వండి. విద్యావ్యవస్థలు బాగుపడాలంటే ప్రతి వ్యక్తిలో అ తపన ఉండాలి. ఆస్తులను కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి తమ ఆస్తులు కాపాడుకుంటు విద్యారంగాన్ని వ్యాపార రంగంగా, ఆదాయ వనరులుగా మార్చుకుంటారన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు, పట్టభద్రులైన మీ అందరికి వాస్తవాలు తెలుసు, నిజాలను గ్రహించండి. నిరుద్యోగుల, ఉద్యోగుల, పట్టభద్రుల సమస్యలను ప్రశ్నిస్తు, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటా ఇస్తున్నాను. ప్రసన్న హరికృష్ణ ఇచ్చిన మాట మరిచే వ్యక్తి కాదు, మీ బిడ్డ మాట తప్పే వ్యక్తి అంతకంటే కాదు. మీలో ఒక్కడిగా, మీ అన్నగా, తమ్ముడిగా, మీ వాడిగా ఆదరించి ఆశీర్వదించండి. మీ సమస్యల పరిష్కారంలో అవకాశం కల్పించండి. ఈ సందర్భంగా పలు సంఘాలు, వాకర్స్ అసోసియేషన్స్, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, పట్టభద్రులు హరికృష్ణకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.ఈ కార్యక్రమం లో నిజామాబాద్, బోధన్ స్థానిక పట్టభద్రులు, విద్యార్థులు మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## తప్పుడు ఫిర్యాదుతో ప్రైవేట్ అధ్యాపకుల టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల తొలగింపు

### తుది జాబితాలో ఉన్నవారి ఓట్లను యధావిధిగా ఉంచాలి...

### తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల తుది జాబితాలో ఉన్న ప్రైవేటు కళాశాలల అధ్యాపకులు ఉపాధ్యాయుల పేర్లను తప్పుడు ఫిర్యాదుతో తొలగించడం జరిగిందని తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ బాలు విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయ సంఘం తప్పుడు ఫిర్యాదును కరీంనగర్ ఎలక్ట్రోలర్ అధికారికి ఉద్దేశపూర్వకంగానే ఫిర్యాదు చేయడం జరిగిందని దీనివలన 350 మంది గా తుది జాబితాలో ఉన్న టీచర్ ఎమ్మెల్సీ ఓటు కలిగిన ఉపాధ్యాయులు,అధ్యాపకులు అమూల్యమైన ఓటు హక్కును కోల్పోవడం జరిగిందని అన్నారు.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 200 మందికి పైగా అధ్యాపకులు ఉపాధ్యాయులు ఓటు హక్కును కోల్పోయారని,తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై విచారణ చేపట్టాలని,ఓటు కలిగిన వారికి కనీసమైన సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా తొలగించడం సరికాదని దీనిపైన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి



ములుగు నీలగిరి వార్త.

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధా న కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను శనివారం జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు కార్ర్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ఏ యూనియన్లు ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి 5 లక్షల ప్రమాద భీమా ను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు మాట్లాడుతూ ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు ఉపయోగించుకోవాలని, ములుగు జిల్లాలోని జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను సభ్యులందరికీ వివరించారు. అదేవిధంగా విలేకరులందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే మన యూనియన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జె యు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్, కోశాధికారి పొన్నాల స్వామి, ఉపాధ్యక్షులు ఏ నరేష్,హరినాదం, కునూరు మహేందర్ ,కిరణ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిప్పనపల్లి రాజు,కే రాజు, సభ్యులు కె అనిల్ కుమార్, ఎం సంపత్, కోటిలింగాచారి, సంపంగి సాంబరాజు, కె రవి, గంద్రత్ విజయాకర్, రమేష్ ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జాతీయ మాతృ భాష దినోత్సవం జరిపిన తెలంగాణ సాహితీ



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఈ రోజు స్థానిక గ్రంథాలయం నందు అంతర్ జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించడం జరిగినది. స్థానిక కవులు మాతృ భాష విశిష్టత తెలుగు గొప్పదనం తెలుగు రచనలు గురించి ప్రసంగించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులు గా నాగ లక్ష్మీ సెక్రటరీ ముఖ్య అతిధులుగా హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు, ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ మరియు జెట్టి లలిత హాజరైనారు. ఈసందర్భంగా గా ప్రముఖులు మాట్లాడుతూ తెలుగు రచనలు తెలుగు భాష దినోత్సవం శ్రీ గిడుగు రామ మూర్తి సేవలు తెలుగు తీయదనం గురించి ప్రసంగించారు , కవుల కవితలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో జాని గ్రంథాలయ పాలకులు, విజయ గోపాల్, రాళ్ళబండి రాజు, నాగేంద్ర ప్రసాద్, ఉమ, సోమశేఖర్, రామరాజు , లా యర్ వైదుల వేంకటేశ్వర్లు, కోటేశ్, రావు , జె. మూర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా వైశ్య సంఘం అధ్యక్షుని ఘనంగా సన్మానం చేసిన వైశ్య సంఘం సభ్యులు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్

సాయంత్రం కామారెడ్డి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా ను ఘనంగా సన్మానం చేసిన కామారెడ్డి పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా కార్యవర్గ సభ్యులు. కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వలపి శెట్టి లక్ష్మీరాజ్యం గుప్త పలువురు వైశ్య సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా అధ్యక్షుడిని జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వైశ్య సంఘం నాయకులు





నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ జన్మదిన పురస్కరించుకొని సీనియర్ వైశ్య సంఘం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు నంగనూరు శ్రీనివాస్ గుప్తా, సీనియర్ వైశ్య సంఘం నాయకులు ఎర్ర శ్రీనివాస్ గుప్తా, చిదుర కృష్ణ గుప్తా, ఆరుగుండ వెంకటరాజయ్య గుప్తా, కుప్పు నారపు రాజుల గుప్తా, ముత్యాల సుధాకర్ గుప్తా, పబ్బ బాలరాజు గుప్తా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా పిఆర్ఓ కొండ శైలేందరు గుప్త పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల బాలకిషన్ గుప్తా మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక నాయకులకు కృతజ్ఞతలు అని . వైశ్యులు రాజకీయంగా ఇంకా రాణించాలని రేఖ గుప్తను ఆదర్శంగా తీసుకోవాలని చిన్న కార్యకర్త స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిందని వైశ్యులకు ఎవరికైనా ఏ సహాయం కావాలన్నా తను ముందుంటానని తెలియజేయడం జరిగింది.

## గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమితులైన రఘుపతి రెడ్డి సన్మానించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన రఘుపతి రెడ్డి సన్మానించిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త .

## డేగల యోగా నందిని ఆత్మహత్య బాధాకరం దాసరి శేఖర్



డేగల యోగా నందిని ఆత్మహత్య బాధాకరం దాసరి శేఖర్ అన్నారు, ఏపీలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక గ్రామానికి చెందిన యోగానందిని ఫస్ట్ ఇయర్ విద్యార్థి నీ ఖమ్మంలో శ్రీ చైతన్య కాలేజీ లో ఆత్మహత్య చేసుకోవటం బాధాకర ఈరోజు స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు పట్టణ కమిటీ అధ్యక్షులు చెన్నగా అర్జున్ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ ఖమ్మంలో శ్రీ చైతన్య కాలేజ్ గతంలో కూడా ఎన్నో సంఘటనలు జరిగినప్పటికీ కేవలం డబ్బుతోనే పరిష్కరించు కుంటారని ఇలాంటి మరణాలు కేవలం దళిత పిల్లలకు జరుగు తుందని డేగల యోగానందిని మరణానికి కారణమైన శ్రీ చైతన్య యజమానంపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ కాలేజీలు కేవలం అధికార అండదండలతోనే నడుస్తున్నాయని ఎవరు చనిపోయిన డబ్బుతోనే ముడిపెట్టి ప్రయత్నాలు చేస్తున్నారని ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఉన్న శ్రీ చైతన్య కాలేజీ లన్ని కూడా మూసివేయాలని డబ్బున్న వారికే అధికారులు అండదండలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా దాసరి శేఖర్ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సినిగిరి చిట్టిబాబు, కందుల పాపయ్య, దేవరాజు, కుమార్, శ్రీను, రమేష్, హరి, రామకృష్ణ, రాము, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి బలపరిచిన అభ్యర్థికి మీ ఓటు వేయాలి

**బిజెపి జాతీయ మహిళా అధ్యక్షురాలు ఎంపీ డీకే అరుణ.**

నర్సంపేట నీలగిరి వార్త.
నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈరోజు వరంగల్ జిల్లా నర్సంపేటలోని బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మరియు జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలోని ఉపాధ్యాయులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ మహిళా అధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ, బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులిసరోత్తం రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు బీజేపీ బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డికి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించగలరని కోరారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం 42 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో కీలక పాత్రపోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు నేడు ఈ దుస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చివరకు కష్టాలు, కన్నీళ్లు, బాధలే మిగిలాయి. స్వరాష్ట్రంలో ఇంకా జీతభత్యాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, గ్రాట్యుటీ బిల్స్ కోసం ఎదురుచూస్తూన్న పరిస్థితి దాపురించింది. చేతగాని కాంగ్రెస్ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏ, జీపీఎఫ్, మెడికల్, గ్రాట్యుటీ సమస్యలు ఇంకా తీరలేదు. రిటైర్డ్ ఉద్యోగులకు అందాల్సిన బెనిఫిట్లకు కూడా దిక్కులేని దుస్థితి దాపురించింది. అసమర్థ కాంగ్రెస్ పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చేసింది. జీవో 317 మీద, పీఆర్సీ కోసం, డీఏలతో సహా బకాయిల విడుదల కోసం ప్రభుత్వం మీద పోరాటం చేసింది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే అని.. ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం, వారి డిమాండ్లు నెరవేరడం కోసం లాఠీదెబ్బలు తిన్నది, జైళ్లకు వెళ్లింది బిజెపి కార్యకర్తలు అని గుర్తించుకోవాలి. కష్టాల్లో తోడుగా నిలిచిన బిజెపి తరపున బరిలో నిలిచిన శ్రీ పులి సరోత్తం రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, కుసుమ సతీష్, నర్సంపేట కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, కాలేజ్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ శర్మ, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ బైరి మురలీకృష్ణ, నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జ్యోతి రావు బాపు పూలే ప్రజాభవన్‌లో బిసి కులగణ సమావేశం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బీసీ కులగణ న పై జ్యోతిభా పూలే ప్రజాభవన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ వి .హనుమంత రావు తో పాటు హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య వీరితోపాటు ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖకు సంబంధించిన నివాస గృహాలను స్వాధీనం సీల్

**దేవాదాయ కమిషనర్ వరంగల్ ఎమ్మార్వో.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
శ్రీ బాల వెంకటేశ్వర స్వామి దేవస్థానం రామన్నపేట పరిధిలో ఉన్న ఎండోమెంట్ సంబంధించిన నివాస గృహాల్లో పదవీ విరమణ అయినా కూడా ఐదు సంవత్సరాల నుండి దేవాదాయ శాఖకు అప్పగించకుండా నివాసం ఉంటున్న నివాసగృహాలను శనివారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, వరంగల్ ఎమ్మార్వో ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకొని గృహాలను సీజ్ చేశారు. దేవాలయము చెందిన హౌస్ నెంబర్, 15-5-20 , దేవాదాయ ధర్మాదాయ శాఖ సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ పరిశీలకులు వరంగల్ విభాగం వారు కార్య నిర్వహణ అధికారులు సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా

**కూణంనేని సాంబశివరావు.**
**కొత్తగూడెం శాసనసభ్యులు**
**తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి**




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
మండలం చిక్కుడు గుంట గ్రామంలో సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు భాగంగా మైసా కొండయ్య భవనం నందు చిక్కుడు గుంట గ్రామంలో అమరవీరుల స్మారక సంస్మరణ పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమం లోపాల్గొని ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య , సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఏఐటీయుసి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం జరిగిన సభలో మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావుగారు హాజరై మాట్లాడుతూ. .... రాష్ట్రంలో పేద ప్రజల కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగించేది ఎర్రజెండా పార్టీ అనని , ఆనాడు స్వాతంత్రం రాకముందు నుండే కమ్యూనిస్టు పార్టీ అంటరానితరం నిర్మూలించాలని సమానత్వం రావాలని భూసంస్కరణలు కొనసాగించాలని , ఈ సమావేశంలో పార్టీ బీటీపీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రావుల మురళీ,రాష్ట్ర కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి,పాల్వంచ పట్టణ కార్యదర్శి సాయిబాబా,మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, తలదాత ముక్కు నర్సారెడ్డి, జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు, సర్వర్, సొందే కుటుంబరావు,గడ్డం మనోహరచారి,పద్మనాభ రాజు,సభ మేడ సత్యం,ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు,కార్యదర్శి రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాడిస సతీష్, మహిళా సమైక్య మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు సమ్మక్క, దుబ్బాక నిర్మల, సుజాత, తోట రమేష్, పులిగల రమేష్, చిక్కుడు గుంట శాఖ కార్యదర్శి బట్ట రామారావు మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# మై భారత్ పోగ్రామ్ లో అడ్వెంచర్ క్యాంప్





హనుమకొండ నీలగిరి వార్త.
నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో అడ్వెంచర్ క్యాంప్ నేడు నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా "మై భారత్" ప్రోగ్రామ్ కింద వరంగల్ కోట, గుండు చెరువు పరిసర ప్రాంతంలో అడ్వెంచర్ క్యాంప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్రం ఉపదర్శకుడు చింతల అన్వేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ, "అడ్వెంచర్ క్యాంప్ ద్వారా శారీరక దృఢత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పని చేసే నైపుణ్యం, సహకార భావన, సమస్యల పరిష్కార సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, భయాలను అధిగమించడం వంటివి అభివృద్ధి చెందుతాయి. ముఖ్యంగా, బాలికలు తమ సామర్థ్యాన్ని ఏ రంగంలోనైనా ప్రదర్శించవచ్చు" అని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ యువజన పురస్కార గ్రహీత మండల పరశురాములు (భారత ప్రభుత్వ పురస్కార విజేత) మాట్లాడుతూ, "అడ్వెంచర్ క్యాంప్ అనేది ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తూ, శారీరక, మానసిక మరియు సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది వ్యక్తులను తమ పరిమితులను దాటి ముందుకు సాగేందుకు ప్రోత్సహించి, సహజ వాతావరణాన్ని మరింతగా అర్థం చేసుకునేలా చేస్తుంది" అని అన్నారు. ఇది భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'మై భారత్' కార్యక్రమం ద్వారా యువతకు గొప్ప వేదికగా మారుతోంది. ఇంకా, "భారత ప్రభుత్వం అంతర్జాతీయ యువ మార్పిడి కార్యక్రమాలను ప్రారంభించాలని కోరుతున్నాను" అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పర్యాటక అధికారి ఎం. శివాజీ, ప్రభుత్వ పింగ్లే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, డా. సువర్ణ (ఎన్సీసీ అధికారి), డా. మమత, డా. రత్నమాల (ఎన్ఎస్ఎస్ అధికారులు), డా. సురేశ్ బాబు, ఆర్. రాజేశ్వరి, అడ్వెంచర్ కోచ్‌లు పి. అన్విత, ఈశ్వర్ పాల్గొన్నారు. శనివారం పింగ్లే డిగ్రీ కళాశాల విద్యార్థినుల కోసం రాక్ క్లైంబింగ్, లేడర్ క్లైంబింగ్, కయాకింగ్, టీమ్ బిల్డింగ్ వంటి మొత్తం అడ్వెంచర్ కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించారు.

# త్వరలో అమ్మ కాబోతున్నారా ?

**మాతృదేవోభవ డెలివరీ ప్యాకేజీని**
**ఆవిష్కరించిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
శనివారం ప్యాకేజీని బుక్ చేసుకున్నవారికి 9 నెలల పాటు ఉచిత గైనకాలజిస్ట్ కన్సల్టేషన్ గర్భధారణ నుండి ప్రసవం వరకు. స్త్రీ తన జీవితంలో అనుభూతి చెందే అతిముఖ్యమైన వాటిలో గర్భం దాల్చడం ఒకటి. ప్రతి తల్లి గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్యంగా ఉండాలని, సంతోషకరమైన బిడ్డకు జన్మనివ్వాలని కోరుకుంటుంది. అయితే గర్భధారణ సమయంలో సరైన నియమాలను పాటించకపోతే తల్లి ఆరోగ్యానికి నష్టం కలిగే అవకాశం ఉంటుంది. అందరికి అందుబాటులో నాణ్యమైన డెలివరీ ప్యాకేజిలు అందుబాటులో నార్మల్ డెలివరీ ₹25,000/- సి-సెక్షన్ 35,000/- మాత్రమే (షరతులు వర్తిస్తాయి). డా. మౌనిక రాజ్ సైని - కన్సల్టెంట్ అబ్‌స్ట్రెట్రిసియన్ గైనకాలజిస్ట్ మాట్లాడుతూ గర్భం దాల్చి బిడ్డకు జన్మనివ్వడం అనేది ప్రతి మహిళకు ఓ పునర్జన్మ లాంటిది. మారుతున్న జీవనశైలి లేటు వయస్సు పెళ్లిళ్లు వళ్ళ మొదటి సారి గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్న వారు ముప్పై ఏళ్ల లోపే ప్రయత్నించాలని అన్నారు. వయస్సు ఎక్కువతున్నకొద్దీ సంతానోత్పత్తి స్థాయిలు తగ్గుతాయి. పురుషుల్లో స్పెర్మ్, మహిళల్లో అండాల నాణ్యత వయసుతో పాటు తగ్గుతూ వస్తుంది. ఇది ముఖ్యంగా ఇప్పుడు మహిళలు ఎదురుకుంటున్న సమస్యలు. దీనివల్ల ప్రసవాలు హై రిస్క్ తో కూడుకుంటున్నాయి అని అన్నారు. డా. అమతుల్ హఫ్సా గైనకాలజిస్ట్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్యసేవలు, అనుభవజ్ఞులైన వైద్యులు కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ నందు స్త్రీలకి మరియు పిల్లలకి ఈ రోజు మనం ప్రతి ఒక్కరికి అతి తక్కువ ఖర్చుతో డెలివరీలు అందుబాటులో అందించాలని ఈ యొక్క ప్యాకేజీలు అందించడం జరిగింది. ఈ యొక్క అవకాశం సద్వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నాం.

# మహా శివరాత్రి రంజాన్ పండుగ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
మహా శివరాత్రి పవిత్ర రంజాన్ పండుగల ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మహా శివరాత్రి రంజాన్ పండుగల నేపథ్యం లో చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులతో నిర్వహించిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భం గా బల్దియా పరిధి వరంగల్ నగర పరిధి లో 30 ఆలయాలు హన్మకొండ పరిధి లో 45 ఆలయాల్లో ఎలక్ట్రికల్ విభాగ అధికారులు లైటింగ్ ఏర్పాట్లు శానిటేషన్ అధికారులు ఆలయ ఆవరణలు పరిశుభ్రం గా ఉంచడం తో పాటు డస్ట్ బిన్ ల ఏర్పాటు ఉండాలని భక్తుల సౌకర్యార్థం మంచి నీటి ఏర్పాట్లు చేయాలని అంతే కాకుండా ఆలయ పరిసరాలలో ఫాగింగ్ చేయించాలని రంజాన్ పవిత్ర ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగే అవకాశం ఉన్నందున వరంగల్ పరిధి లో 55 మసీదుల్లో హన్మకొండ పరిధి లో 55 మసీదుల్లో ఎలక్ట్రికల్ విభాగం వారు సీరియల్ బల్బు లతో అందం గా అలంకరించాలని జిల్లా కలెక్టర్ సూచించినట్లు వక్ఫ్ బోర్డు నుండి తగు ఏర్పాట్లు చేసేలా చూడాని మసీదుల్లో శానిటేషన్ తో పాటు ఫాగింగ్ చేపట్టేలా చూడాలని షబ్ -ఏ- బరాత్ పండుగ సందర్భం గా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భం గా కమిషనర్ అధికారులకు సూచించారు.

వేసవి కాలం నేపథ్యం లో నీటిసరఫరా తీరు పై సమీక్షా వేసవి కాలం నేపథ్యం లో బల్దియా వ్యాప్తం గా నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్నారు. నగర వ్యాప్తం గా ఉన్న ఫిల్టర్ బెడ్ లలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి కే యు సి ఫిల్టర్ బెడ్ ల యందు పంపు సెట్లు ఏర్పాటు చేయాలని నీటి సరఫరా తీరు పై వర్క్ ఇన్స్పెక్టర్ లు ఏ ఈ లు క్షేత్ర స్థాయి లో రెగ్యులర్ గా పర్యవేక్షణ జరపాలని తక్షణ అవసరాలకోసం రోజు వారీ లేబర్ లను ఏర్పాటు చేసుకోవాలని నీటి సరఫరా జరుగుతున్న బావు ల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలని పనిచేయని బోర్ వెల్స్ చేతి పంపులకు వెంటనే మరమ్మత్తులకు చేయించాలని నగర పరిధి లో నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో 24 వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని నగరం లో 85% ప్రాంతాల్లో రోజువారీ నీటి సరఫరా 15% ప్రాంతాల్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా జరగాలని నీటి సరఫరా కు సంబంధించి చిన్న చిన్న మరమత్తులు ఉంటే పూర్తి చేసి నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని ఎస్ ఈ సంబంధిత అధికారులతో నీటి సరఫరా తీరు పై రోజు సమీక్షించాలని వేసవి కాలం నేపథ్యం లో నగర అవసరాలకు సరిపడే నీటి నిల్వలు ధర్మసాగర్ లో అందుబాటు లో ఉన్నాయని నీటి సరఫరా లో ఏమైనా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెం: 9701999645, 7207908583 వాట్స్ ఆప్ నం:9701999676 లలో సంప్రదించాలని కమిషనర్ నగర వాసులను కోరారు.
ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర బయాలజిస్ట్ మాధవరెడ్డి ఎంహెచ్ఓ డా. రాజేష్ ఈ ఈ లు మహేందర్ శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ లు రంగారావు రాజ్ కుమార్ రవి కిరణ్ సానిటరీ సూపర్వైజర్లు భాస్కర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు

**నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి.**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మిలతో కలిసి పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద మొదటి విడుత లో 10 ప్రభుత్వ పాఠశాలల్లో 2 కోట్ల 74 లక్షల 15వేల రూపాయల నిధులతో పాఠశాలల్లో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు,పాఠశాలలో పచ్చదనం, వర్మి కంపోస్ట్, కిచెన్ గార్డెన్లు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్ల , స్వచ్ఛత పక్వాడ స్వచ్ఛతనం కార్యక్రమం, నిపుణుతో చర్చలు, వైజ్ఞానిక క్షేత్రస్థాయి సందర్శనలు తదితర అంశాలను ప్రణాళికబద్ధంగా వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రెండవ విడతలో పీఎం శ్రీ పథకం కింద 6 ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన 20 లక్షల 25 వేల 500 రూపాయల నిధులతో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు పాఠశాలల్లో స్వచ్ఛ పచ్చదనం పెంపొందించుట హెర్బల్ గార్డెన్ల ఏర్పాటు, డిప్ ఇరిగేషన్ సిస్టం, వర్మీ కంపోస్ట్ ఇంకుడు గుంటలు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లు, స్వచ్ఛత పక్వాడ స్వచ్ఛదనం కార్యక్రమం, నిపుణుతో చర్చలు, విద్యార్థులకు క్షేత్రస్థాయి వైజ్ఞానిక సందర్శన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వర్మి కంపోస్టులు, ఇంకుడు గుంటలు ఏర్పాటు, జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు, రెడ్కో సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుకు నిత్యం పర్యవేక్షిస్తూ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో మార్చి మొదటి వారంలోగా ఆయా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సెక్టోరల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
బూర్గంపాడు ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్, మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. రోజూ వారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శుభ్రం చేస్తున్నారని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏ రోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. బియ్యంలో పురుగులేమీ రావడం లేదు కదా అని ఆరా తీశారు. రావడం లేదని నిర్వాహకులు తెలిపారు. అలాగే నిల్వ ఉంచిన కూరగాయలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వస్తే గృహంలో ప్రతి మరుగుదొడ్లను పరిశీలించి ప్రతిరోజు మరుగుదొడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. వస్తి గృహంలో విద్యార్థులు నిద్రించేందుకు ఏర్పాటుచేసిన బెడ్స్ ను పరిశీలించి ఇంతమంది విద్యార్థులు నిద్రించడానికి ఈ బెడ్లు ఎలా సరిపోతాయి, మిగిలిన వారు క్రింద పడుకుంటున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అంతకముందు విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. స్టడీ అవర్లో విద్యార్థులను గణితంలో పలు ప్రశ్నలు అడిగి బోర్డు మీద రాయించారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని,మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, హాస్టల్ వార్డెన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో 15 కుటుంబాలు చేరిక

**నాయకుల కాలనీ గ్రామ ప్రజలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుంది**
**బహుజన రాజ్యస్థాపణకై SC, st,bc,లు ఐక్యమవ్వాలి**
**బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
చర్ల మండల పరిధిలోని నాయకుల కాలనీ గ్రామానికి చెందిన 15 కుటుంబాల ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో శనివారం(%ఎంజూ%) బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ పార్టీ కండువా కప్పి వారిని సగర్వంగా పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీలోకి నాయకుల కాలనీ గ్రామస్తులు రావడం ఎంతో శుభ పరిణామం అని అంబేద్కర్ మిషనరీ లో భాగస్వామ్యం అవ్వడం అనేది ఈ గ్రామస్తుల చైతన్యానికి నిదర్శనం అని అన్నారు. పార్టీ నిరంతరం ఈ కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. బహుజన రాజ్యాధికారానికి ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు ఐక్యమవ్వాలని బహుజన సమాజ్ పార్టీ చేసే ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల కార్యదర్శి నక్క సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.